క్లుప్తంగా

ఎస్‌ఐకి సన్మానం



పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలో నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎస్‌ఐ వెంకటస్వామిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు రాములు యాదవ్, స్థానిక నాయకులతో కలసి శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో కుమ్మరి గోవిందు, ఎంపీటీసీ ఎల్లస్వామి, అశోక్‌రెడ్డి, శ్రీను, చందు, రాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

రెండు బైక్‌లు చోరీ

కొత్తకోట రూరల్: పామాపురం, రామకృష్ణాపురం గ్రామాల్లో మంగళవారం రాత్రి రెండు బైక్‌లు చోరీకి గురయ్యాయి. ఎస్‌ఐ మంజునాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పామాపురం గ్రామానికి చెందిన జి.కుర్మన్న తన హెచ్ఎఫ్ డీలక్స్ బైక్‌ను మంగళవారం రాత్రి ఇంటి ముందు ఉంచి ఇంట్లో నిద్రించాడు. రామకృష్ణాపురం గ్రామానికి చెందిన గుజ్జుల కుర్మన్న హీరో హోండా స్ప్లెండర్ ప్లస్ బైక్‌ను వాకిట్లో ఉంచి ఇంట్లో నిద్రించాడు. ఉదయం లేచి చూసే సరికి బైక్ కనిపించకోవడంతో తెలిసిన వారు ఎవరైనా తీసుకెళ్లారని గ్రామంలో వెతికారు. ఎంతకు కనిపించకపోవడంతో బైక్‌ను పోగొట్టుకున్న ఇద్దరు వ్యక్తులు కొత్తకోట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ మంజునాథ్‌రెడ్డి తెలిపారు.

శివాలయంలో హుండీ..



చిన్నంబావి: మండలంలోని పెద్దదగడ శివాలయంలో మంగళవారం అర్ధరాత్రి సమయంలో దొంగలు హుండీ పగలగొట్టి నగదు దోచుకెళ్లారు. హుండీలో రూ. 20 వేల నగదు ఉండొచ్చని గ్రామస్తులు భావిస్తున్నారు. బుధవారం ఉదయం గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. శివాలయాన్ని ఎస్‌ఐ ఓబుల్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్యాప్తు చేస్తున్నామని, నిందితులు పట్టికొని కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు.

'అమ్మఒడి' వాహనంతో మేలు



వీపనగండ్ల: రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్న సదుద్దేశంతో స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి అమ్మ ఒడి వాహనాన్ని కేటాయించింది. ఈ వాహన కేటాయింపుతో మండలంలోని గర్భిణులకు ప్రయోజనం చేకూరనున్నదని ఎంపీపీ కమలేశ్వర్‌రావు, సింగిల్ విండో చైర్మన్ రామన్‌గౌడ్, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి అన్నారు. ఈ వాహనాన్ని కొల్లాపూర్ ఎమ్మెల్యే ప్రారంభించి వీపనగండ్ల ఆస్పత్రికి అప్పగించారు.

ఆర్థికసాయం అందజేత

వీపనగండ్ల: మండల కేంద్రంలో ఇటీవల మరణించిన బోయ వెంకటపల్లి నర్సింహ కుటుంబాన్ని బుధవారం మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య, సర్పంచ్ నర్సింహ పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న డీలర్ బస్వరాజ్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, గోపి, కావలి మహేష్, రామకృష్ణ, నక్క విష్ణు, వెంకటేష్, ఆంజనేయులు తదితరులు బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయాన్ని అందజేశారు.

నర్సరీ నిర్వహణపై నిర్లక్ష్యం తగదు



పెబ్బేరు రూరల్: ఉపాధి నిధులతో గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల నిర్వహణపై నిర్లక్ష్యం చేయొద్దని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సుదర్శన్ అన్నారు. బుధవారం వనపర్తి మండలంలోని చందాపూర్‌లో కంపోస్టు షెడ్డు, ఉపాధి పనులు, శానిటేషన్, పల్లె పకృతివనం, ప్రాథమిక పాఠశాలలో రికార్డులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిజిటల్ క్లాసుల విద్యా బోధనను పరిశీలించారు.

వారాంతపు సంత వేలం

చిన్నంబావి: మండల కేంద్రంలో నిర్వహించే వారాంతపు సంత తైజార్‌కు సర్పంచ్ రంజిత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి వసంత ఆధ్వర్యంలో బుధవారం వేలం నిర్వహించారు. ఈ వేలంలో మండలంలోని పెద్దదగడకు చెందిన వెంకటేశులు రూ.1.96 లక్షలకు తైజారును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నంబావి నూతన గ్రామపంచాయతీ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు వారాంతపు సంతలో ఎలాంటి ట్యాక్సీ వసూలు చేయలేదని, గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం ఈ తైబజారు వేలం నిర్వహించినట్లు తెలిపారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం



అమరచింతలో తల్లులకు అవగాహన కల్పిస్తున్న మంగమ్మ

ఆత్మకూర్: పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాగించడం ద్వారా బిడ్డలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని చైర్‌పర్సన్ గాయత్రి, సీడీపీఓ భారతిరెడ్డి, కమిషనర్ నాగరాజు అన్నారు. బుధవారం పట్టణంలోని ఆరో వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ యాదమ్మ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అమరచింత: అప్పుడే పుట్టిన చిన్నారులకు తల్లి ముర్రుపాలు పట్టించాలని, అవి చిన్నారిలో రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ అన్నారు. పట్టణంలోని ఆరో అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్‌పర్సన్ హాజరై గర్భిణి, ప్రసూతి మహిళలకు తల్లిపాల విశిష్టత గురించి అవగాహన కల్పించారు.

పాన్‌గల్: నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లి పాలు ఎంతగానో ఉపయోగపడుతాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆసియాబేగం అన్నారు. బుధవారం మండలంలోని రేమద్దులలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని మంగంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ నారాయణమ్మ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇస్తేనే వారిలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే గుడ్లు, పాలు వంటి పౌష్టిహారం బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పెబ్బేరు రూరల్: తల్లి పాలే పుట్టిన బిడ్డకు శ్రేష్టమైనవని సర్పంచ్ వినీలారాణి అన్నారు. బుధవారం శ్రీ రంగాపురం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ మూడో కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ లక్ష్మమ్మ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అనంతరం సర్పంచ్ చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, కార్యదర్శి నందకిషోర్, అంగన్‌వాడీ కార్యకర్త మంజులరాణి అనురాద, ఆశ వర్కర్ భాగ్యలక్ష్మి, బాలింతలు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్‌లో మాట్లాడుతున్న గాయత్రి



శ్రీరంగాపురంలో..



మంగంపల్లిలో..



రేమద్దులలో..

ఆయిల్‌పాం సాగుతో అధిక లాభాలు



ఆయిల్‌పాంపై అవగాహన కల్పిస్తున్న అధికారి

చిన్నంబావి: ఆయిల్‌పాం సాగుతో రైతులకు అధిక లాభాలు వస్తాయని ఏఈఓ యుగంధర్ తెలిపారు. బుధవారం మండలంలోని కొప్పునూరులో సుంకిరెడ్డి అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌పాం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌పాం సాగు చేయాలనే వారికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయిల్‌పాం తోట మధ్యలో వేరుశనగ, పెసర, మినుము, నువ్వులు, పొద్దుతిరుగుడు తదితర పంటలను అంతర పంటలుగా సాగు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి రాజు, వీఎఫ్ఏ నరసింహ, ఫీల్డ్ అసిస్టెంట్ కత్తి కురుమూర్తి పాల్గొన్నారు.

రుణమాఫీతో పాటు వడ్డీ చెల్లించాలి

పెబ్బేరు రూరల్: రైతులు బ్యాంకుల్లో తీసుకున్న రూ.లక్ష రుణంపై పెరిగిన వడ్డీ కూడా ప్రభుత్వమే బ్యాంకులకు చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీ రూ.లక్ష రుణమాఫీ అమలులో తీవ్ర జాప్యం వల్ల వడ్డీ మరో రూ.లక్ష పెరిగిందన్నారు. రూ.లక్ష రుణమాఫీ దశల వారీగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించిన సంగతిని గుర్తు చేస్తూ పెరిగిన వడ్డీని సైతం చెల్లించి రైతులను రుణ విముక్తులను చేయాలని కోరారు.

పింగళి వెంకయ్యకు ఘన నివాళి



వనపర్తిలో పింగళి వెంకయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కవులు, నాయకులు

వనపర్తి టౌన్: దేశంలో సమస్త జనులకు చిహ్నంగా జాతీయ జెండాను రూపొందిన పింగళి వెంకయ్య సేవలు మరువలేనివని ప్రజావాగ్గేయకారుడు రాజా రామ్‌ప్రకాశ్ అన్నారు. బుధవారం పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకొని టీజేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజా రామ్‌ప్రకాశ్ మాట్లాడుతూ.. స్వాతంత్రోద్యమంలో అలుపెరగని పోరాటాలు చేసి గొప్ప యోధుడని కొనియాడారు. కార్యక్రమంలో కవులు గిరిరాజాచారి, డాక్టర్ నాయకంటి నరసింహాశర్మ, ఈశ్వర్, దేవన్న నాయుడు, గంధం నాగరాజు, బాలస్వామి నాయుడు బండలయ్య, వెంకటయ్య, పరమేశ్వచారి, మురళీధర్ చారి, మాధవచారి, సత్యం చారి తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలో బుధవారం స్వాతంత్ర్య సమరయోధుడు, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో బస్టాండు ఆవరణలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సామ్యానాయక్, మాజీ సర్పంచ్ కృష్ణయ్యగౌడ్, వడ్డెర భూమయ్య పాల్గొన్నారు.

వాల్మీకులు పోరాటానికి సిద్ధం కావాలి

వీపనగండ్ల: ఆర్థికంగా వెనకబడి ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న వాల్మీకి బోయలు రాజ్యాధికార సాధన ఉద్యమాలకు సిద్ధం కావాలని రాష్ట్ర వాల్మీకి బోయల సంఘం కన్వీనర్ హనుమంతు, అధ్యక్షుడు వెంకటేష్‌నాయుడు పిలుపునిచ్చారు. ఈ నెల 6వ తేదీన కొల్లాపూర్ పట్టణంలో బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వాల్మీకి బోయల ఆత్మగౌరవ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను మండల కేంద్రంలో విడుదల చేశారు.

ప్రతిపక్ష నాయకులపై కేసులు సరికాదు



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ఖిల్లాఘనపురం: వాట్సాప్‌లో ఎవరో పంపిన మెసేజ్‌ను మరో వ్యక్తికి ఫార్వర్డ్ చేశారనే నెపంతో ప్రతిపక్ష నాయకులపై కేసులు నమోదు చేయడం అప్రజాస్వామికమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిబాబుగౌడ్, మండల అధ్యక్షుడు నవీన్‌రెడ్డి దుయ్యబట్టారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన బీజేపీ ఓబీసీ జిల్లా కార్యదర్శి ఆశన్నకు ఇటీవల వాట్సాప్‌లో వచ్చిన ఓ మెసేజ్‌ను మరో వ్యక్తికి పంపడాన్ని తప్పుగా చూపుతూ ఎస్‌ఐ శ్రీహరి బైండోవర్ కేసు నమోదు చేయడంపై మండిపడ్డారు. సదరు వ్యక్తి ఉన్న గ్రూప్‌లో మెసేజ్ వస్తే మిగతా వారు కూడా ఫార్వర్డ్ చేసినా.. కేవలం ఆశన్న పైనే ఎందుకు కేసు నమోదు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు. సోషల్ మీడియా ఫార్వర్డ్ మెసేజ్‌ల మీద ఎలాంటి కేసులు నమోదు చేయొద్దని గతంలో సుప్రీం కోర్టు సైతం ఆదేశాలు జారీ చేసినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో బీజేపీ కార్యదర్శులు అంజనేయులు, శివ శంకర్, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

38వ రోజుకు చేరిన స్వీపర్ల సమ్మె

పెబ్బేరు రూరల్: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని స్వీపర్లు చేపట్టిన సమ్మె బుధవారం 38వ రోజుకు చేరింది. కలెక్టర్ కార్యాలయం సమీపంలో కొనసాగుతున్న దీక్షా శిబిరంలో స్వీపర్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మాసన్న మాట్లాడుతూ ప్రభుత్వం శ్రమ దోపిడికి పాల్పడుతుందని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు శోభారాణి, ఖాజపాషా, రషీద్, ఖయ్యాం, బాలస్వామి, కురుమన్న, గీత, నాగమ్మ, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



'తొలిమెట్టు'తో బోధన సులభతరం



పాన్‌గల్‌లో ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈఓ

అమరచింత: ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమం తీసుకొచ్చిందని, దీంతో విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా నేర్చుకునే అవకాశం ఉంటుందని ఎంఈఓ భాస్కర్‌సింగ్ తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పీఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో బుధవారం ఉపాధ్యాయులకు తొలిమెట్టు కార్యక్రమంపై శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఒకటి నుంచి ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులలో ప్రాథమిక అభ్యాసన దూరమవుతుందని, చతుర్విధ ప్రక్రియలు మరిచిపోతున్నారని వీటిని విద్యార్థులకు అర్థం అయ్యేలా బోధించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎం కరుణాకర్, క్లస్టర్ హెచ్ఎం బలరాముడు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: ప్రాథమిక పాఠశాల విద్యార్థులలో కనీస సామర్థ్యాలను పెంపొందించాలని మండల విద్యాధికారి జయశంకర్ అన్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా బుధవారం పెద్దమందడి మండల కేంద్రంలో గల ఎమ్మార్సీ భవనంలో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఇచ్చిన కరదీపికను క్షుణ్ణంగా చదివి అనుసరించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు ఉమాదేవి, ఈశ్వరాచారి తదితరులు ఉన్నారు.

పాన్‌గల్: విద్యార్థుల్లో మౌలిక భాష, గణిత బోధన సామర్థ్యాలు పెంపుదలే లక్ష్యంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు మండల కేంద్రంలో బుధవారం ఎఫ్ఎల్ఎన్‌పై శిక్షణ ప్రారంభమైంది. ఈ శిక్షణను ఉద్దేశించి ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, మండల నోడల్ ఆఫీసర్ శంకరయ్య మాట్లాడుతూ తెలుగు, గణితం, ఇంగ్లిష్ సబ్జెక్టులపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నామని, మొదటి రోజు తెలుగు సబ్జెక్టుపై శిక్షణ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. శిక్షణ ఇన్‌చార్జ్‌లుగా ఆర్పీలు రాందాసు, రవికుమార్ వ్యవహరించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం మద్దిలేటి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మదనాపురం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాల్సిన అవసరం ఉందని ఎంఈఓ కృష్ణయ్య సూచించారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కొత్తకోట, మదనాపురం మండలాల ఉపాధాయుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పలు సూచనలు చేసారు. కార్యక్రమంలో దుప్పల్లి కాంప్లెక్స్ హెచ్ఎం ఆంజనేయులు, హెచ్ఎం నిర్మలాదేవి, ఆర్పీలు కిరణ్, కృష్ణవేణి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మదనాపురంలో..

కష్టపడ్డ వారికే ప్రాధాన్యం ఇవ్వాలి



మాట్లాడుతున్న సీఆర్ జగదీశ్వర్‌రావు

పాన్‌గల్: కొల్లాపూర్ నియోజకవర్గంలో కష్టకాలంలో కాంగ్రెస్ జెండాను మోసి, పార్టీని కాపాడిన వ్యక్తిని అధిష్టానం గుర్తించి వచ్చే ఎన్నికల్లో టికెట్ కేటాయించాలని టీపీసీసీ సభ్యుడు సీఆర్ జగదీశ్వర్‌రావు కోరారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల మద్దతు, కార్యకర్తల అండ ఉన్న తనను అధిష్టానం తప్పక గుర్తించి పార్టీ టికెట్ ఇస్తుందన్నారు. ఈ ఎన్నికలు తనకు చివరి ఎన్నికలని, ఒక్కసారి అవకాశం ఇచ్చి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రూ.500 కే గ్యాస్ సిలిండర్, పింఛన్ రూ.4వేలు ఇంట్లో ఇద్దరికి అందిస్తారనే హామీలను ఇంటింటి ప్రచారం చేయాలన్నారు. అంతకుముందు మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు ఆయన మద్దతు ప్రకటించి సమ్మెలో కొద్దిసేపు కూర్చున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యక్షులు నర్సింహనాయుడు, మాజీ సర్పంచ్‌లు చంద్రయ్య, బాలస్వామి, పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్‌రెడ్డి, సుధాకర్‌యాదవ్, ఇలీయాస్, రాంచంద్రయ్య, రామకృష్ణ, రోహిత్‌సాగర్ పాల్గొన్నారు.

పశువులకు వ్యాధి నిరోధక టీకాలు



కల్వరాలలో పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి

అమరచింత: వర్షాకాలంలో పశువులకు వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందస్తుగా ప్రభుత్వ ఆదేశాలతో టీకాలను అందిస్తున్నామని మండల పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ తెలిపారు. మండలంలోని చింతరెడ్డిపల్లిలో బుధవారం పాడి పశువులకు గాలికుంటు, లంబిస్కిన్, గాలికుంటు వ్యాధులకు సంబంధించిన టీకాలను సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో అందించారు. ఈమేరకు పశువైద్యాధికారి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న 128 గేదెలతో పాటు 148 పశువులకు టీకాలను అందించామన్నారు. పాడి రైతులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది భార్గవి, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

607 పశువులకు..

వీపనగండ్ల: మండలంలోని కల్వరాలలో బుధవారం 607 పశువులకు రోగనిరోధక టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారులు సత్యం, శివాజీ, మధుసూదన్ తెలిపారు. పశు వైద్య శిబిరాన్ని సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో 143 ఆవులకు, 89 గేదెలకు గాలికుంటు టీకాలు, చర్మవ్యాధి టీకాలు 143, 232 పశువులకు నట్టల నివారణ మందులను వేశామన్నారు.

గోపాల్‌పేట: ఉమ్మడి మండల వ్యాప్తంగా పశువులకు గాలికుంటు, ముద్ద చర్మవ్యాధి టీకాలు, నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తున్నారని, పాడి రైతులు మూగజీవాలకు మందులు వేయించాలని జెడ్పీటీసీ భార్గవి, జయన్న తిర్మలాపూర్ సర్పంచ్ లక్ష్మీకళ అన్నారు. టీకాల పంపిణీని మండలంలోని జయన్న తిర్మలాపూర్‌లో ప్రారంభించారు. 299 గేదెలు, 42 ఆవులకు టీకాలు వేశామని మండల పశువైద్యాధికారి ఉదయ్‌కుమార్ తెలిపారు.

ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించం



మాట్లాడుతున్న డీఆర్డీఓ నర్సింహులు

ఆత్మకూర్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని డీఆర్‌డీఓ నర్సింహులు, ఏపీడీ సుల్తాన్, ఎంపీపీ బంగారు శ్రీను అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 13వ విడత ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని గ్రామ పంచాయతీలకు గాను 2021 జులై 1నుంచి 2023 మార్చి 31 వరకు రూ.3.58 కోట్లు ఖర్చు చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. సభకు ముందే గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ఖర్చుల వివరాలు వెల్లడించినట్లు తెలిపారు. ఈమేరకు కూలీలు పనులు చేసినా అనివార్య కారణాల వల్ల కొలతలలో లోపాలు, స్మార్ట్‌కార్డులు, పోస్టాఫీస్ తదితర కారణాల వల్ల కూలీలకు డబ్బులు చెల్లించలేకపోయినట్లు వివరించారు. వివిధ కారణాల వల్ల పంచాయతీ కార్యదర్శులకు, టీఏలకు రూ.7 వేలు జరిమానా విధించారు. కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ అధికారి సత్యనారాయణరెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎస్ఆర్పీ కొండలు, ఏపీసీ అంజగౌడ్, ఏపీఓ విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం



వనపర్తిలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు



మదనాపురంలో..

పాన్‌గల్: డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు బుధవారం మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ రాము, జేఏసీ నాయకులు సుబ్బయ్య, శివ, పెంటయ్య, మద్దిలేటి, చంద్రశేఖర్, సుగ్రీవుడు, స్వామి, శివరాజు, హర్జునయ్య, కురుమూర్తి, సాయిలు, పరుశరాములు, శాంతయ్య, నాగమణి, శేషమ్మ, కృష్ణమ్మ, నాగమ్మ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి వినతి

మదనాపురం: రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి, కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులపై వివక్ష చూపుతుందని, కార్మికులందరినీ పర్మినెంట్ చేసి నెలకు రూ.19,500 వేతనం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో మధు, పరశురాం, శ్రీనివాసులు, రమేష్, సహదేవుడు, నాగన్న, తిరుపతయ్య, చంద్రయ్య, దస్తగిరి, గట్టన్న, ఖాదర్, బాలు, పోచన్న, మొగులమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: వనపర్తి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె 28వ రోజుకు చేరుకుంది. ఎంపీడీఓ కార్యాలయం వద్ద కార్మికులు చేస్తున్న సమ్మెకు సీఐటీయూ జిల్లా సభ్యుడు పుట్టా ఆంజనేయులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మద్దిలేటి, రామచంద్రయ్య, శ్రీనివాసులు, హనుమంతునాయక్, చంద్రయ్య, నాగరాజు, రాజు, మోహన్, నర్సమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

కాల్వలో మహిళ గల్లంతు

ఆత్మకూర్: ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాల్వలో గల్లంతైన మహిళ ఆచూకీ లభ్యం కాలేదని ఎస్‌ఐ నరేందర్ తెలిపారు. మండలంలోని మూలమల్లకు చెందిన శంకరమ్మ (65) ఆదివారం రాత్రి ఇంట్లో నుంచి చెప్పాపెట్టకుండా పోయి జూరాల ప్రధాన ఎడుమకాల్వలో దూకిందన్నారు. కొంతకాలంగా బాధిత మహిళ మానసిక పరిస్థితి బాగోలేదని పేర్కొన్నారు. గ్రామ శివారులోని ఎన్‌టీఆర్ ప్రధాన ఎడమ కాల్వలో దూకి ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని తెలిపారు. జూరాల ప్రాజెక్టు రెగ్యులేటర్ వద్ద గేట్లను మూయించి మూడు రోజులుగా రామన్‌పాడ్ ప్రాజెక్టు వరకు వెతికినా శంకరమ్మ ఆచూకీ లభ్యం కాలేదని, ఈవిషయమై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ వివరించారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల అందజేత

కొత్తకోట రూరల్: మండలంలోని వడ్డెవాటకు చెందిన పలువురు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అందజేశారు. అన్నసాగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో వడ్డెవాటకు చెందిన శ్రీనుకు రూ.12వేలు, తిరుపతయ్యకు రూ.15,500లు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులు అందించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, లక్ష్మీకాంత్‌రెడ్డి, మండ్ల రవి, రాజుగౌడ్, శంకర్‌బాబు తదితరులు ఉన్నారు.

వేగంగా అభివృద్ధి పనులు

ఆత్మకూర్: మున్సిపాలిటీ కేంద్రంలో అభివృద్ధి పనులు వేగవంతంగా చేపడుతున్నామని చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ నాగరాజు అన్నారు. బుధవారం పట్టణంలోని 8వ వార్డులో నూతనంగా నిర్మించిన డ్రెయినేజీలను పరిశీలించారు. ఇక్కడ రూ. 2లక్షలతో కల్వర్టును నిర్మిస్తున్నామని, పాత కరెంట్ ఆఫీసు వద్ద కల్వర్టు నిర్మించేందుకు పనులు ప్రారంభించామన్నారు. పట్టణంలో ఇదివరకే రూ.3కోట్ల నిధులతో సీసీరోడ్లు, డ్రెయినేజీలు నిర్మించామని, ఇంకా మూడు వార్డుల్లో పనులు కొనసాగుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవియాదవ్, మోసీన్, రియాజ్ ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మదనాపురం: పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని వైద్య ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. మండలంలోని దంతనూరులో సమీపంలోని పాత బావి నిల్వ నీటిలో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ విసిరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిల్వ నీటిలో దోమలు ఆవాసం ఏర్పాటు చేసుకొని అంటు వ్యాధులకు కారణం అవుతాయన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విండో వైస్ చైర్మన్ చీర్ల శ్రీనివాసులు, జమ్ములు, మార్కెట్ డైరెక్టర్ ఆటో నాగరాజు, చుక్క కృష్ణయ్య, ఆశా కార్యకర్త భాగ్యలక్ష్మి, హర్షవర్ధన్‌రెడ్డి, ఉప్పరి నారాయణ, మురళి, హరీశ్‌రెడ్డి, బేరి రాజేష్ పాల్గొన్నారు.